

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 214 మంగళవారం 04 ఆగస్టు 2026 పేజీలు 8 వెల :

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనుల్లో

# వేగం పెంచండి

- గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనులపై పవన్ కల్యాణ్ సమీక్ష
- మడఅడవుల విస్తరణలో దేశంలోనే రెండోస్థానానికి చేరుకున్నామన్న పవన్
- ఈ ఏడాది మరింత బాధ్యతగా మడఅడవుల పెంపకం చేపట్టాలని వ్యాఖ్య
- మడ అడవుల స్థాపనకు అక్టోబర్ నుంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి



**అమరావతి**

తీర ప్రాంత రక్షణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనుల్లో వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పనుల పురోగతిపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యం ఏ మేరకు పూర్తైంది? ఎన్ని మొక్కలు నాటారు? మడ అడవులు విస్తీర్ణంలో పెరుగుదల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీబీ జీ రాం జీ పథకంలో భాగంగా తీర ప్రాంత జిల్లాలకు అదనంగా మరో 70 లక్షల మొక్కలు కేటాయించారని గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్య సాధనకు ఇది అదనపు బలమని పేర్కొన్నారు. - మిగతా3లో

## ప్రధాని వీడియో తొలగింపునకు

# జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

- మెటాతో పార్లమెంటరీ ప్యానెల్ చీఫ్
- అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు? అని మెటా అధికారులను ప్రశ్న
- “ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
- క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది







### 19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

- సీఎం డీకేతో కలిపి 33కు చేరిన మంత్రివర్గ సభ్యులు
- కార్యక్రమానికి హాజరుకాని సిద్ధరామయ్య

## శాంతిస్తున్న

# గోదావరి

- ప్రవాహం తగ్గినా లంక గ్రామాలకు చుట్టుముట్టూ వరదే
- ధవళేశ్వరం వద్ద క్రమంగా తగ్గుతున్న వరద ప్రవాహం
- ఒకటో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- కొనసాగుతున్న జలదిగ్బంధం
- పడవల్లోనే లంక వాసుల రాకపోకలు



**అమరావతి**

గోదావరికి ఎగువ నుంచి ప్రవాహం తగ్గింది. దీంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.5 అడుగులకు చేరింది. సముద్రంలోకి 9.73 లక్షల క్యూసెక్కుల వరద నీరు వెళ్తోంది. అయినా కోనసీమ జిల్లాను వరద చుట్టుముట్టే ఉంది. లంక గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. రాకపోకలకు పడవలే దిక్కుగా ఉన్నాయి. వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. - మిగతా3లో




## రేపు దేవరపల్లిలో వైఎస్ జగన్

# పర్యటన

పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శన

కొనుగోళ్ల పరిశీలన--రైతులతో ముఖాముఖి



**అమరావతి**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 5న తూర్పు గోదా వరి జిల్లాలో పర్యటించనున్నారు. దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కొను గోళ్ల తీరును పరిశీలించడంతోపాటు ఆ రైతులతో నేరుగా మాట్లాడనున్నారు. - మిగతా3లో



### ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9 సాంకేతికత!

- లైసెన్స్ ఇచ్చిన అమెరికా సంస్థలు
- సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పనకు మార్గం సుగమం
- స్వల్ప వ్యవధిలోనే క్షేత్రస్థాయికి కొత్త వంగడాలు

## గ్రీన్‌ఫీల్డ్..

# రయ్‌రయ్

- ఖమ్మం--దేవరపల్లి హైవేపై రాకపోకలకు అనుమతి
- 2017లో డీపీఆర్, రూ.3,573 కోట్లతో నిర్మాణం
- హైదరాబాద్ నుంచి రాజమండ్రి, వైజాగ్‌కు సులభంగా ప్రయాణం
- ఇతర మార్గాలతో పోలిస్తే తగ్గనున్న దూరాభారం




**ఖమ్మం/అమరావతి**

ఖమ్మం--దేవరపల్లి నేష నల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తిస్థాయిలో అందు బాటులోకి వచ్చింది. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 165 కి.మీ మేర నిర్మించిన ఈ రహదారి ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద మొదలై ఏపీలోని రాజమండ్రి సమీపాన ఉన్న దేవరపల్లి వద్ద ముగు స్తుంది. 2017లో ఈ ప్రాజెక్టుకు రూ.3,573 కోట్లతో కేంద్రం ద్వారా అనుమతులు మంజూరయ్యాయి. ఈ రహ దారి నిర్మాణంతో ఏపీ వెళ్లే వారికి సుమారు 100 కి.మీ. కలిసి రానుంది. చిన్నచిన్న పనులు మినహా నిర్మా ణం పూర్తవడంతో ఇన్నాళ్లు వైరా మండలం సోమవరం నుంచే అనుమతించిన వాహనా లను ఆగస్టు 1నుంచి - మిగతా3లో

# డ్రగ్స్ వ్యతిరేక పోటీల్లో సత్తా చాటిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3

యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వివిధ పోటీల్లో పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అద్భుత ప్రతిభ కనబరిచారు.డ్రగ్స్ క్షణిక ఆనందాన్ని ఇస్తాయి కానీ జీవితాంతం బాధను మిగులుస్తాయి మత్తు కాదు నీ లక్ష్యాలే నీకు నిజమైన కిక్ ఇవ్వాలి.ఒక్క తప్పు నిర్ణయం నీ భవిష్యత్తును మార్చగలదు.నీ కలలను మత్తుకు బలి ఇవ్వద్దు... మత్తు తాత్కాలికం-దాని నష్టం శాశ్వతం" అనే నినాదంతో విద్యార్థినిలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.స్కిట్,డాన్స్,పాట, పెయింటింగ్ మరియు షార్ట్ ఫిలిం తదితర పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు,మత్తు పదార్థాల దుష్ప్రభావాలను తమ కళాత్మక ప్రదర్శనల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించి న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు.ఈ విభాగాల్లో అత్యధిక బహుమానాలు సాధించి కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారు.పోటీల్లో అత్యధిక బహుమానాలు సంపాదించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనితను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.విద్యార్థినిలను మరియు కోఆర్డినేటర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులుతో పాటు ఇతర అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.





# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3?పులివెందుల:నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు,సిబ్బందితో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో ప్రజలకు ఆశా, ఆరోగ్య కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలి అని ఆదేశించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ డెంగ్యూ దోమల వ్యాప్తి, నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు.

### డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టే ప్రదేశాలు:

ఇంటి లోపల:లి ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్ వెనుక ఉండే డ్రిప్ ట్రేలు, పూల కుండీల కింద ఉండే ప్లేట్లు, మూతలు లేని వాటర్ ట్యాంకులు, డ్రమ్ములు, సిమెంట్ తొట్లు మరియు మనీ ప్లాంట్ బాటిళ్లలో నిల్వ ఉన్న నీటిలో డెంగ్యూ దోమలు గుడ్లు పెడతాయి.

ఇంటి బయట/పరిసరాలలో:లి వర్షపు నీరు నిలిచే పాత టైర్లు, ప్లాస్టిక్ కప్పులు, ఖాళీ బాటిళ్లు, కొబ్బరి బొండాలు, పెంకులు, రోడ్లపై ఉండే చిన్న గుంతలు మరియు భవన నిర్మాణ ప్రదేశాలలో నిల్వ ఉండే నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి.

### లార్వా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు:

ప్రతి శుక్రవారం 'డ్రై డే' :

వారానికి ఒకసారి ఇంట్లో ఉన్న కూలర్లు, ట్యాంకులు, డ్రమ్ములలోని నీటిని పూర్తిగా ఖాళీ చేసి, తోమి శుభ్రంగా ఎండబెట్టాలి.

నీటి పాత్రలపై మూతలు: తాగునీరు, వాడకపు నీటి పాత్రలు మరియు ట్యాంకులపై దోమలు ప్రవేశించకుండా గట్టిగా మూతలు ఉంచాలి.

పరిసరాల పరిశుభ్రత: ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండే పాత టైర్లు, కొబ్బరి బొండాలు, ఖాళీ బాటిళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలి.

ఆయిల్ బాల్స్ వాడకం: నీరు నిల్వ ఉండే పెద్ద గుంతలు, మురుగు నీటిపై ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ వేయడం వల్ల లార్వాలకు ఆక్సిజన్ అందక చనిపోతాయి.

### దోమ కాటు నుండి వ్యక్తిగత రక్షణ:

డెంగ్యూ దోమలు ప్రధానంగా పగటిపూట మాత్రమే కుడతాయి, కాబట్టి శరీరం పూర్తిగా కప్పబడేలా పొడవాటి చేతుల దుస్తులు ధరించాలి.

దోమతెరలు ఓ మెష్: నిద్రించే సమయంలో ఖచ్చితంగా దోమతెరలు వాడాలి. ఇంటి కిటికీలకు మెష్ అమర్చుకోవాలి.

జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని సిద్దయ్య తెలిపారు.ఈ సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ నరసింహ సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్నినో ప్రభావిత ప్రాంతాలలో పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**- ఎల్నీనో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సూచనలు సలహాలు.**

**- తక్కువ కాల వ్యవధి పంటలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వండి.**

**- వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి డాక్టర్ సునీల్ కుమార్.**




పులివెందుల రురల్ కదిలించే వార్త ఆగస్టు 3

పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ లోని పులివెందుల మండలం అచ్చువెల్లి, ఉలిమెల్ల, ఈ కొత్తపల్లి మరియు ఎర్రబల్లి 2 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ పరిశోధనా స్థానం, ఉటుకూరు ఆధ్వర్యంలో, వ్యవసాయ కళాశాల, పులివెందుల మరియు వ్యవసాయ శాఖ, పులివెందుల సంయుక్త సహకారంతో పులివెందుల మండలంలోని అచ్చెవెల్లి గ్రామంలో రైతులకు "పంటలపై ఎల్-నినో ప్రభావాలను ఎదుర్కొనే విధానాలు" అనే అంశంపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు ఎల్-నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ (కాంటింజెన్సీ) పంటలు, తక్కువ వ్యవధిలో పండే పంట రకాలు, నేలలో తేమను సంరక్షించే పద్ధతులు, వర్షాభావ పరిస్థితుల్లో పంటల నిర్వహణ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే చర్యలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక వంటి అంశాలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు.అనంతరం ఉలిమెల్ల గ్రామంలో క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించి, పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఎల్-నినో ప్రభావాలను తగ్గించే యాజమాన్య పద్ధతులు, నేల తేమ సంరక్షణ చర్యలు, ఆలస్యంగా రుతుపవనాలు ప్రారంభమైనప్పుడు సాగు చేయదగిన ప్రత్యామ్నాయ పంటలు మరియు స్వల్పకాలిక పంట రకాలపై క్షేత్రస్థాయిలో సూచనలు అందించారు.ఈ సందర్భంగా రైతులు వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను పాటిస్తూ, తక్కువ నీటితో అధిక దిగుబడిని అందించే పంటలను ఎంపిక చేసుకోవాలని, నేలలో తేమను సంరక్షించే శాస్త్రీయ పద్ధతులను విస్తృతంగా అనుసరించాలని శాస్త్రవేత్తలు సూచించారు.ఈ కార్యక్రమం అనంతరం ఉలిమెల్ల గ్రామంలో రైతులతో క్షేత్రస్థాయిలో పరస్పర చర్చలు నిర్వహించి, వారి సందేహాలకు శాస్త్రీయ సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ఎల్-నినో పరిస్థితుల్లో పంట నష్టాలను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ నిర్వహణపై రైతుల్లో అవగాహన పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం, ఉటుకూరు శాస్త్రవేత్త డా. ప్రభాకర్ రెడ్డి, డా. సునీల్ కుమార్, డా. సుబ్రమణ్యం, డా. మాధురి, డా. యాస్మిన్, పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వ్యవసాయ కళాశాల, పులివెందుల సహాయ ఆచార్యులు డా. ప్రత్యూష, డా. బాలచంద్ర, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, బద్వేలు వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.




# దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగమే కీలకం

**- బ్యాంకింగ్ రంగం ద్వారా ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుతాయి**

**- యూనియన్ బ్యాంక్, ఏపీజీబీ మేనేజర్లు వెంకట్, సందీప్ కుమార్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3ం

దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగమే కీలకమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట్, అలాగే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సందీప్ కుమార్ రెడ్డిలు అన్నారు. స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం "అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట్, సందీప్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ దేశ ఆర్థికవ్యవస్థను, అభివృద్ధి మరియు క్రమ బద్దం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్య వ్యవస్థలైన బ్యాంకింగ్ రంగం ద్వారా ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుతాయన్నారు. అలాగే వాణిజ్యశాస్త్ర విద్యార్థులు ఈ విద్యతో భవిష్యత్తు పురోగతి కనపరచాలని, దేశ అభివృద్ధి కి పాటు పడాలని తెలియ జేశారు. సందీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వాణిజ్యం అనేది దేశ ఆర్థిక వ్యవస్థ, సమగ్ర అభివృద్ధిపై ఆధారపడి ఉందన్నారు. భవిష్యత్ వాణిజ్య రంగంపైనే ఆధారపడి ఉందని, ఈ ఆర్థిక అభివృద్ధికి వాణిజ్య శాస్త్ర విద్యార్థులే కీలకమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే బ్యాంకింగ్ రంగం ప్రధాన పాత్ర పోషించాల్సి ఉందన్నారు. బ్యాంకింగ్ రంగంలో నేటి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ రంగంలో వివిధ రకాల క్యాడర్లు, ఉన్నత స్థాయి క్యాడర్లు ఉన్నాయని మంచి ఉజ్వల భవిష్యత్తు కూడా ఉంటుందన్నారు. కామర్స్ విద్యార్థులు బ్యాంకింగ్ రంగంలో ఉత్సాహం చూపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, నీరజ, కళాశాల ప్రిన్సిపల్ మునేశ్వరయ్య, కామర్స్ అధ్యాపకులు రాఘవేంద్ర, రాజేశ్వరి, గోవర్ధన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సింహాద్రిపురం.P.H.Sలో జూనోసిస్ వ్యాధులపై అవగాహన సదస్సు



సింహాద్రిపురం: సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జూనోసిస్ (జంతువుల నుండి మనుషులకు వ్యాపించే) వ్యాధులు మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానకి ఏపీ కార్ల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ~~~ డాక్టర్ వి.శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వివరంగా సమాచారాన్ని అందించారు. జంతువుల నుండి మనుషులకు సంభవించే వ్యాధులలో అత్యంత ప్రమాదకరమైనది రేబిస్ అని,పెంపుడు జంతువులు లేదా పిచ్చి కుక్కలు కరిచిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలో వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు.ఆంత్రాక్స్ సోకిన గొర్రెలు, మేకల మాంసాన్ని సరిగా ఉడకబెట్టకుండా తింటే ఆంత్రాక్స్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని,కావున మాంసాన్ని బాగా ఉడకబెట్టి మాత్రమే తినాలని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర తో పాటు ఉపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి, పద్మనాభరెడ్డి,శైలశ్రీ, నరసింహులు,నాగేశ్వరరెడ్డి మరియు సూర్యభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అరెస్ట్ అత్యంత దుర్మార్గం

**- మాజీ కో-ఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3

ఆదివారం రాత్రి ఆలూరు వైయస్సార్సీపీ మీూ విరుపాక్షి ఇంటిలోకి ఒక తీవ్రవాది చొరబడినట్లు, అర్ధరాత్రి సమయంలో దాడులు చేసి ఆయనను మరియు ఆయన కుమారుడిని అరెస్ట్ చేయడం అత్యంత అనాగారకం, దుర్మార్గమైన చర్య అని మాజీ మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుడు,వాల్మీకి నాయకులు దాసరి చంద్రమౌళి తీవ్రంగా మండిపడ్డారు.?ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై పలు కీలక విమర్శలు గుప్పించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం మరిచి,కేవలం 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.సామాన్య కార్యకర్తల నుంచి మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలనే కాకుండా,ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రజాప్రతినిధులపై కూడా ఇలా దాడులు చేసి అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో,రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కేవలం వైయస్సార్సీపీ నాయకులను ఇబ్బంది పెట్టడమే ఈ ప్రభుత్వ ప్రధాన అజెండాగా మారిందని దుయ్యబట్టారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీల అభ్యున్నతి కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు,సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే, ఎంపీల వరకు రాజ్యాంగ పదవులలో సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. వాల్మీకి జాతి అభ్యున్నతికి జగనన్న చేసిన కృషి అమోఘమని,అనేక పదవుల్లో వాల్మీకులకు అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని స్పష్టం చేశారు.?బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని, ప్రత్యేక డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విమర్శించారు.?కక్షపూరిత రాజకీయాలు మాని,ప్రజలకు మేలు చేసే దిశగా సుపరిపాలన అందించి మన్ననలు పొందాలని హితవు పలికారు.అధికారం అనేది ఎల్లవేళలా మీదే ఉండదు అని గుర్తుంచుకోవాలని,ఇదే విధంగా అరాచక రాజకీయాలు కొనసాగిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చంద్రమౌళి హెచ్చరించారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా

## - తొలి ఆరు నెలలు తల్లిపాలే ఉత్తమ ఆహారం

**- ముర్రు పాలతోనే ఆరోగ్యానికి బంగారు బాట**

**- ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో వేములలో విస్తృత అవగాహన**

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. హసీనా**



వేముల కదిలించే వార్త ఆగస్టు 3 నవజాత శిశువు ఆరోగ్యవంతమైన జీవితానికి తల్లిపాలే తొలి రక్షణ కవచమని, పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించడం ద్వారా శిశువులో వ్యాధినిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే. హసీనా పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం వేముల-5 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.శిశువు జన్మించిన వెంటనే వచ్చే ముర్రు పాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన ఔషధమని, తొలి ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వడం ద్వారా శిశువుకు అవసరమైన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా అందుతాయని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సులభంగా జీర్ణమవడంతో పాటు మెదడు ఎదుగుదల, శారీరక వికాసం, రోగనిరోధక శక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.పోతపాలు లేదా ఇతర ప్రత్యామ్నాయ ఆహారాన్ని చిన్న వయసులో ఇవ్వడం వల్ల ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరోచనాలు, జీర్ణ సంబంధిత సమస్యలు, ఇతర అంటువ్యాధులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దేందుకు తల్లిపాల సంస్కృతిని ప్రతి ఇంట్లో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అనంతరం గర్భిణులు, బాలింతలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. శిశు ఆరోగ్య పరిరక్షణలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వి.రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ.




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3 పులివెందులలోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకసంస్మరణ కార్యక్రమంలో పబ్బతి కుటుంబ సభ్యులు, వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళు లర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా దివ్యాంగులు పబ్బతి దక్షిణామూర్తిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వాసవి క్లబ్ పులివెందుల శాఖ అధ్యక్షులు మాలేపాటి హరిబాబు, జోనల్ చైర్మన్ రొట్టెల వినోద్ కుమార్, వాసవి క్లబ్ సరస్వతి పథకం చైర్మన్ మేడం దినేష్ కుమార్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, కుట్టు శిక్షణ కేంద్రం టీచర్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మర వాహనాలు తనిఖీలు

**- మైనర్ రైడింగ్ త్రిపుల్ రైడింగ్‌పై కఠిన చర్యలు**
**- ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 03:

పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ల సర్కిల్ వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.పులివెందుల ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై త్రిపుల్ రైడింగ్ చేయడం,మైనర్లు వాహనాలు నడపడం (మైనర్ రైడింగ్)మరియు సరైన వాహన పత్రాలు (డాక్యుమెంట్లు)లేకపోవడంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులను తనిఖీ చేసి,తగిన హెచ్చరికలతో పాటు జరిమానాలు విధించారు.?ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ?మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దు అని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,వాహన పత్రాలను



వెంట ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.?ఈ తనిఖీల్లో పలువురు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన

**- ప్రతి కుటుంబానికి సంక్షేమం -- ప్రతి గ్రామానికి అభివృద్ధే లక్ష్యం: బీటెక్ రవి**





చక్రాయపేట(కదిలించే వార్త) ఆగస్టు 03:

సంక్షేమం ప్రతి కుటుంబానికి, అభివృద్ధి ప్రతి గ్రామానికి చేరాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు.చక్రాయపేట మండలం గడ్డంవారిపల్లి గ్రామంలోని గొందిలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సూచనలు, సహకారంతో గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని బీటెక్ రవి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేష్టమైనది: సీ డి పి ఓ వి. సునిత

**-ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**
**-అలవలపాడు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు**





వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 03: బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి తల్లిపాలే ఎంతో శ్రేష్టమైనదని ఐసీడీఎస్ వేంపల్లె ప్రాజెక్ట్ సీడీపీఓ వి. సునిత అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం అలవలపాడు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టతపై బాలింతలు, గర్భిణులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ సునిత మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, ఇవి బిడ్డకు మొదటి రోగనిరోధక శక్తిగా, మొదటి టీకాల రక్షణగా పనిచేస్తాయని వివరించారు. బిడ్డ జన్మించిన మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలను మాత్రమే అందించాలని, ఆ సమయంలో నీరు కూడా పట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మాతృత్వం అనేది ఒక అందమైన అనుభూతి అని కొనియాడారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో, బిడ్డ పుట్టిన తర్వాత కూడా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం అంతే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిపాలు పట్టించడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభద్ర, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు త్రివేణి, నాగేశ్వరిలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నియామకాలలో భారీ అక్రమాలు

**-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**
**-ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వైఎస్సార్‌సీపీ పోరాటం ఉధృతం**
**-పులివెందుల టౌన్‌హాల్ సమావేశంలో నాయకుల పిలుపు**




పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 03: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని,ఇటీవల చేపట్టిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో పులివెందుల భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ (రౌండ్ టేబుల్) సమావేశం ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,తొండూరు మండల ఇంచార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ మండలాల యువజన,విద్యార్థి విభాగాల కన్వీనర్లు,పార్టీ నాయకులతో వారు సమావేశమై మాట్లాడారు.?సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో పారదర్శకత పాటించకుండా,అర్హులైన అభ్యర్థులను పక్కనపెట్టి అనర్హులకు,అధికార పార్టీ అనుచరులకు ఉద్యోగాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు.స్పోర్ట్స్ కోటా పేరుతో నిబంధనలకు విరుద్ధంగా జీవోలు మార్చి వెయిటేజ్ మార్కులు జోడించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని నిరసించారు.డీఎస్సీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని,ఈ అక్రమాలపై వెంటనే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎటువంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా 1,35,000 పైగా గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేసి రికార్డు సృష్టిస్తే,ఈ కూటమి



ప్రభుత్వం కేవలం 16 వేల పోస్టుల భర్తీలోనే తీవ్ర అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు.?ఎన్నికల ముందు 'సూపర్ సిక్స్' పేరుతో నిరుద్యోగ భృతి (నెలకు రూ 3,000), ఆడబిడ్డ నిధి (రూ 1,500),బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ వంటి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.భోగాపురం విమానాశ్రయం మరియు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు క్రెడిట్ కొట్టేయడం టీడీపీ ప్రభుత్వానికి అలవాటైందని,చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.?కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చిన రిలే నిరాహార దీక్షలు,నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ పాలనలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించే బాధ్యత యువతపై ఉందన్నారు.?ఈ చర్చా వేదికలో స్థానిక సీనియర్ నాయకులు, యువజన,విద్యార్థి విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తమ నిరసన గళాన్ని వినిపించారు.



# కొప్పర్తి పారిశ్రామిక శిక్షణా కేంద్రం ఏర్పాటు ఎప్పుడు?

**- కడప జిల్లాపై కూటమి ప్రభుత్వానికి కక్ష ఎందుకు?:**

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, ఆగస్టు 3 (కదిలించే వార్త): కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రం పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంపై రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ ప్రకారం విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా 2023 డిసెంబర్ 4న కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడలో రూ.250 కోట్ల అంచనా వ్యయంతో 19.5 ఎకరాల్లో పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కేంద్రం మంజూరు చేసిందని గుర్తు చేశారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 సెప్టెంబర్ 24న జారీ చేసిన జీవో నెం.56 ద్వారా ఈ కేంద్రాన్ని కొప్పర్తి నుంచి అమరావతికి తరలించే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. దీనిపై కడప జిల్లా, రాయలసీమ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 15న కేంద్రానికి లేఖ రాసి కేంద్రాన్ని కొప్పర్తిలోనే కొనసాగించాలని కోరిందన్నారు. అనంతరం 2025 మార్చి 6న కేంద్ర ప్రభుత్వం కూడా ఈ కేంద్రం కొప్పర్తిలోనే కొనసాగుతుందని రాష్ట్రానికి స్పష్టం చేసిందని తెలిపారు.అయినప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడం ఆందోళన కలిగిస్తోందని తులసి రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే మరోసారి ఈ కేంద్రాన్ని అమరావతికి తరలించే ప్రయత్నాలు జరుగుతాయేమోనన్న అనుమానాలు జిల్లా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు.వెంటనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించి, కొప్పర్తిలో పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే కడప జిల్లా, రాయలసీమ ప్రజల ఆగ్రహాన్ని కూటమి ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ధర్మవరం నుంచి లెన్స్‌కార్ట్‌ను బహిష్కరించే వరకు శాంతియుత ధర్నాలు కొనసాగుతాయి

**- ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్**



కదిలించే వార్త ధర్మవరం ఆగస్టు 3

ధర్మవరం పట్టణంలోని స్థానిక ఆప్టికల్ వ్యాపారుల చేపట్టిన మా ఆందోళన కార్యక్రమాలు పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతాయని మరియు ధర్మవరం నుంచి లెన్స్‌కార్ట్‌ను బహిష్కరించే వరకు మా ధర్నా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ స్పష్టం చేసింది.మా వ్యాపార పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా మా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని , మీడియా ద్వారా సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ధర్మవరం ప్రజలు, వినియోగదారులు మరియు అన్ని వర్గాల ప్రజలు స్థానిక వ్యాపారులకు అండగా నిలిచి తమ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం ఆగష్టు 01 నుండి విక్రయాల ప్రారంభం

**-తిరుపతి జిల్లాలో 28 కేంద్రాల్లో అందుబాటులోకి బియ్యం విక్రయాలు**
**-రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు చర్యలతో ప్రజలకు ఊరట జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**
**-ప్రజలకు అందుబాటు ప్రభుత్వ లక్ష్యం**
**-రైతుబజార్లు, రైస్ మిల్లర్ల విక్రయ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బియ్యం**
**-తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 3 ఆగస్టుతిరుపతిలో రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం ఆగష్టు 01 నుండి విక్రయాల ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా తిరుపతి జిల్లాలో 28 కేంద్రాలలో తక్కువ ధరకే బియ్యం విక్రయాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి పట్టణం నందు రైతుబజార్‌లో జరిగిన తక్కువ ధరల బియ్యం విక్రయ ధరల స్థిరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్కువ ధరల బియ్యం విక్రయ కార్యక్రమాన్ని తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావులతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లైస్ శాఖ ఆధ్వర్యంలో రెండు రకాల ఫైన్ వెరైటీ బియ్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో కిలోకు రూ.65 ల నుంచి రూ.70 ల వరకు విక్రయిస్తున్న స్టీమ్డ్ బీపీటీ బియ్యాన్ని రూ.52లకు, రూ.58 నుంచి రూ.62 వరకు విక్రయిస్తున్న రా బీపీటీ బియ్యాన్ని రూ.50లకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 115 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమం అమలవుతుండగా, తిరుపతి జిల్లాలో 28 కేంద్రాల్లో బియ్యం విక్రయాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం నమోదవుతున్నాయని, తిరుపతి జిల్లాలో జూన్, జూలై నెలల్లో సుమారు 22 శాతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 22 జిల్లాలకు పైగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. వర్షాభావం కొనసాగితే వరి ఉత్పత్తి తగ్గి బియ్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా రైస్ కార్డుదారులకు మార్కెట్ ధర కంటే కిలోకు రూ.10 నుంచి రూ.14 వరకు తక్కువ ధరకే బియ్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కో రైస్ కార్డు కు నెలకు 26 కిలోల బియ్యాన్ని ఒకే బ్యాగ్ రూపంలో అందజేస్తామని, విడివిడిగా విక్రయించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ, ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రైతుబజార్లు, రైస్ మిల్లర్ల అవుట్‌లెట్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 115 రైతుబజార్లు, 500 ప్రత్యేక విక్రయ కేంద్రాల్లో తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపఈ కార్యక్రమంలో ఆర్డిఒ రామ్మోహన్, పౌర సరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు,మార్కెటింగ్ అధికారి సురేంద్ర బాబు, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నగరపాలక సంస్థకు 39 వినతులు. కమిషనర్ ఎఫ్.ఏ.సి) శారదా దేవి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 3 ఆగస్టు

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 39 వినతులు వచ్చాయని కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 16 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 23 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా కొర్లగుంట దండు మారియమ్మ గుడి వద్ద మురుగునీటి కాలువ బ్లాక్ అయినది సరి చేయాలని, ఎస్. వి నగర్ లో నూతనంగా కాలువలు నిర్మించాలని, ఇందిరా నగర్ లో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, ఆటో నగర్ లో కాలువలు శుభ్రం చేయించాలని, రామచంద్ర మిషన్ వద్ద హోటల్ వారు వ్యర్థాలు రోడ్లపై వేస్తున్నారు చర్యలు తీసుకోవాలని, తెలుగు నగర్లోని మసీదు వద్ద కాలువకు గోడ నిర్మించాలని, నారాయణ పురం వద్ద వీధి లైట్లు మరమ్మత్తు చేయాంచాలని, తెలుగు గంగ నీరు సక్రమంంగా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, సెక్రటరీ శ్రీ విద్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్ గురువారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 3

పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి కాలనీ సమీపంలో కోట్ల రూపాయలు వెచ్చించి నూతనముగా నిర్మించిన మెయిన్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు మున్సిపాలిటీ స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేయుచుండడంతో స్థానికులు ఇదేమి కర్మ రా నాయనా అంటున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన పోస్ట్ ఆఫీస్ కు వచ్చే కస్టమర్లకు ద్విచక్ర వాహనాలు వాహనాలు పెట్టుకునేందుకు పార్కింగ్ లేకుండా ఈ విధంగా అక్రమ నిర్మాణం నిర్మిస్తే ఎలా అని వారంటున్నారు. ఇంత మెయిన్ పోస్ట్ ఆఫీస్ ఇంత వ్యయంతో నిర్మిస్తే ఆ పోస్ట్ ఆఫీస్ కనబడకుండా ఈ నిర్మాణాలు ఏమిటి అని వారంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు అధికారులకు తెలిసి నిర్మిస్తున్నారా, లేక వారే నిర్మించుకుంటున్నారా అర్థం కావడం లేదని వారు అంటున్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన స్థలంలో ఈ విధంగా నిర్మాణాలు జరుగుతూ ఉంటే మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని, వర్క్ కూడా ఏమైనా ఇందులో వాటాలు ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా పోస్ట్ ఆఫీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆశ్రమంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- పిటాదీశ్వర సదుర్గానంద సరస్వతి స్వామీజీ**



కడప ఆగస్టు 3 కదిలించే వార్తవీరబల్లి ఆశ్రమానికి సంబంధించిన స్థలాల విషయంలో ఎలాంటి ఆధారాలు, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా కొందరు వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాదీశ్వర సదుర్గానంద సరస్వతి స్వామీజీ ఆరోపించారు. సోమవారం సందర్భంగా కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ యూట్యూబ్ ఛానళ్ల ద్వారా తనపై, పరంపర ఆనంద మఠాధిపతి ఆశ్రమానికి సహకరిస్తున్న భక్తులు, సంబంధిత వ్యక్తులపై అసత్య ఆరోపణలతో వీడియోలు ప్రసారం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ప్రభుత్వ అధికారులతో పాటు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొందరు కావాలనే అసత్య ప్రచారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం కారణంగా తనకు, కుటుంబ సభ్యులకు, ఆశ్రమ భక్తులకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ ప్రభుత్వం, పోలీసు అధికారులు వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు. ఇకపై ఆశ్రమం లేదా తనపై పరువునష్టం కలిగించే అసత్య ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గొడవల కారణంగానే పఠాన్ మహబూబ్ బాషా హత్య

**-నిందితులను అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలింపు**

**-హత్య వివరాలు వెల్లడించిన పులివెందుల డిఎస్పి మురళి నాయక్**



పులివెందుల క్రైమ్ కదిలించే వార్త ఆగస్టు 3

పులివెందుల మండల పరిధిలో జరిగినటువంటి పఠాన్ మహబూబ్ బాషా హత్యకు గొడవలే కారణమని, కేసులో నిందితుడు నూరు భాషను అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ముందు హాజరపరిచి రిమాండకు తరలించడం జరిగిందని డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. సోమవారం పులివెందుల అర్బన్ సీఐ శ్రీరాం మరియు ఎస్సై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పాత్రికేయ సమావేశంలో మహబూబ్ బాషా హత్యకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ముద్దాయి షేక్ నూర్ భాషా మరియు మరణించిన పఠాన్ మహబూబాషాల మధ్యగల గొడవల కారణంగానే ఆగస్టు ఒకటవ తేదీ కదిరి రోడ్డులో నామాలగుండు సమీపంలో మెహబూబ్ భాషను జాకీ రాడ్డుతో తలపై కొట్టి చంపి పటాన్ మహబూబ్ బాషాను ముద్దాయి నూర్ భాషా లారీ తో శవాన్ని తొక్కించి ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేశాడని పోలీసులు తనదైన శైలిలో విచారణ చేపట్టి నిందితుడిగా నూరు భాషను నిర్ధారించి సోమవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని నేరాన్ని అంగీకరించిన నూర్ భాషాను నిబంధనలను పాటిస్తూ అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచామన్నారు. ఈ సందర్భంగా మర్డర్ మిస్టరీని విచారణ చేపట్టి ఫలితాలు రాబట్టిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# ఎద్దులకొండ ఆలయ ప్రాకార నిర్మాణానికి సీజీఎఫ్ నిధులు మంజూరు చేయాలి

**-విజయవాడలో దేవాదాయ శాఖ కమిషనర్, ఉన్నతాధికారులకు ఆలయ కమిటీ వినతి**



వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 03: వేంపల్లె మండల సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దులకొండ) చుట్టూ ప్రాకార నిర్మాణం చేపట్టేందుకు సీజీఎఫ్ నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను కోరారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రత్యేక సిఫారసుతో ఆలయ ప్రాకార నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ విజయవాడలోని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, రీజినల్ జాయింట్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డిలను కలిసి ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు ప్రాకార నిర్మాణం అత్యవసరతను వివరించారు. అలాగే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేషీలోని పి.ఏ.ను కలిసి సీజీఎఫ్ నిధులు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి.వి. రమణ, కమిటీ సభ్యులు నాగిశెట్టి సునీల్, పి. హరి ప్రవీణ్, కార్యనిర్వహణాధికారి కడప సుభాష్ పాల్గొన్నారు.

# బహిరంగ మద్యపానం, డ్రంకెన్ డ్రైవ్‌పై పోలీసుల ఉక్కుపాదం

**-డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక తనిఖీలు**

**-చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వేంపల్లి సీఐ హెచ్చరిక**



వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 03:

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు బహిరంగ మద్యపానం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతర సంఘవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు వేంపల్లె పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ టీ. నరసింహులు ఆధ్వర్యంలో ఆర్కే వ్యాలీ ఎస్ఐ, పోలీసు సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బృందావన్ కాలనీ, గాంధీ రోడ్డు, చింతారంపల్లి, రవిరెడ్డి పెట్రోల్ బంక్ పరిసరాలతో పాటు నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా డ్రోన్ కెమెరాల సహాయంతో పాడుబడిన భవనాలు, పొలాలు, చెట్ల పొదలు, నిర్మానుష్య ప్రాంతాలపై గగనతలం నుంచి నిఘా నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గుర్తించి తనిఖీలు నిర్వహించగా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వేంపల్లె సీఐ మాట్లాడుతూ, బహిరంగ మద్యపానం, డ్రంకెన్ డ్రైవింగ్, జూదం, మట్కా తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికతతో పోలీసుల నిఘా మరింత పటిష్ఠంగా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

# కాలజ్ఞాన క్షేత్రంలో కదిలించే కథనం





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 3

తెలుగు నేలపై ఆధ్యాత్మిక చైతన్యానికి, కులమతాలకు అతీతమైన మానవతా విలువల బోధనకు దివ్య నిలయం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు నడయాడిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రం. జగద్గురువులు అందించిన జ్ఞానమార్గాలు, కాలజ్ఞాన సిద్ధాంతాలు కోట్లాది మంది భక్తులకు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దేశవిదేశాల నుంచి భక్తులు పరమ పవిత్ర భావంతో, భక్తిశ్రద్ధలతో మోకరిల్లే ఈ పీఠం యొక్క గౌరవాన్ని, పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అయితే, దివంగత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి వారి అనంతరం పీఠాధిపత్యం, మఠాంతర్గత నిర్వహణ మరియు కుటుంబ వ్యవహారాలకు సంబంధించి 8వ తరం వారసుల మధ్య తలెత్తిన విభేదాలు, ఆపై సోషల్ మీడియా వేదికగా సాగుతున్న విమర్శల పర్వం సమస్త భక్తకోటిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది.

## అనుచరుల ఆరోపణలు.. సోషల్ మీడియా విమర్శలు

ఇటీవల కాలంలో పలుమార్లు పూర్వ మఠాధిపతి సతీమణి శ్రీమతి మారుతి మహాలక్ష్మి పాత్రికేయుల ముందుకు వచ్చి ప్రెస్ మీట్ నిర్వహించి, తాత్కాలిక మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారిపై, వారి అనుచరులపై పలు ఆరోపణలు చేశారు. మఠంలో నివసిస్తున్న వారి భద్రత, హక్కులు మరియు పూర్వపు వీలునామా ప్రకారం గోవిందస్వామికి ఉన్న అర్హతలను ప్రస్తావిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు, ఆపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు ఆధ్యాత్మిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

వాస్తవానికి, గతంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో, స్థానిక గ్రామీణులు మరియు పెద్దల సమక్షంలో అభిప్రాయ సేకరణ జరిపి, శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారిని తాత్కాలిక 12వ మఠాధిపతిగా నియమించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పీఠాధిపత్య వ్యవహారాలు, హక్కులకు సంబంధించిన అంశాలు న్యాయస్థానం (కోర్టు) పరిధిలో పరిశీలనలో ఉన్నాయి.

## చట్టబద్ధమైన వేదికలు ఉండగా సోషల్ మీడియా రచ్చ ఎలా?

వివాదాలు కోర్టు పరిధిలో ఉన్నప్పుడు, న్యాయస్థానాలు లేదా దేవాదాయ శాఖ, ధార్మిక పరిషత్ వంటి చట్టబద్ధమైన వేదికల ద్వారా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంది. కానీ, వ్యక్తిగత ఆరోపణలను సోషల్ మీడియాలో పెట్టి రచ్చ చేయడం వల్ల ఏ ఒక్క వర్గానికి విజయం దక్కదు. పైగా, తరతరాలుగా కోట్లాది మంది భక్తులు పూజించే "బ్రహ్మంగారి మఠం" పవిత్రత వీధిపాలవుతుందనే ఆందోళన భక్తులలో వ్యక్తమవుతోంది.

మరొకవైపు, ప్రస్తుతం తాత్కాలిక మఠాధిపతిగా బాధ్యతల్లో ఉన్న శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు నిగ్రహం పాటిస్తూ, వివాదాలకు దూరంగా ఉంటున్నప్పటికీ.. నిరంతరం జరుగుతున్న విమర్శలపై స్పందించి, మఠం పవిత్రతను కాపాడేలా, భక్తులకు పారదర్శకమైన వివరణనిస్తూ శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు చొరవ చూపాలని ఆధ్యాత్మిక వేత్తలు కోరుతున్నారు.

## స్వార్థ శక్తులను అడ్డుకోవాల్సిన అవసరం!

ఈ మొత్తం వివాదంలో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న విభేదాల కంటే, వారి చుట్టూ చేరి ఉప్పు-నిప్పు రాజేస్తున్న కొందరు స్వార్థ అనుచరులు, మధ్యవర్తుల పాత్రే ఎక్కువగా ఉందనేది భక్తుల అభిప్రాయం. సోషల్ మీడియాలో విద్వేషకరమైన పోస్టులతో పబ్బం గడుపుకుంటున్న ఇటువంటి శక్తులను ఇరువర్గాల వారసులు తక్షణమే గుర్తించి దూరంగా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పరిష్కార మార్గాలపై పత్రికా విజ్ఞప్తి

వీరబ్రహ్మేంద్రస్వామి వారి పవిత్ర రక్తాన్ని పంచుకుని పుట్టిన 8వ తరం వారసులుగా, న్యాయస్థానం తీర్పు ఇచ్చే వరకు ఓర్పు వహించి, సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలకు స్వస్తి పలకాలని భక్తజనం కోరుతున్నారు. స్వామివారి కాలజ్ఞానాన్ని, మానవతా విలువలను ప్రచారం చేయడంలో పోటీపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా, కోర్టు పరిధిలో ఉన్న అంశాలకు భంగం కలగకుండా, మఠంలో శాంతిభద్రతలను కాపాడేందుకు దేవాదాయ శాఖ, స్థానిక పోలీసులు, యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలి. బాధ్యతలేని విమర్శలతో పీఠం ప్రతిష్టను దెబ్బతీయకుండా, చట్టపరమైన ప్రక్రియను గౌరవిస్తూ ఇరువర్గాలు పీఠపు గౌరవాన్ని కాపాడాలని, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి పవిత్ర మఠం మళ్లీ ఆధ్యాత్మిక శోభతో వికసించాలని సమస్త భక్తకోటి ఆశిస్తోంది.

# కమల్ అమృత్ వాణి-215



గ్రంథా జ్ఞానప్రదా నిత్యం మౌనగురవ ఏవ తే ।
పఠనేన వివేకశ్చ జీవితస్య ప్రకాశకః॥ తాత్పర్యం.

పుస్తకాలు మాట్లాడని గురువులు.అవి అనుభవాల సారాన్ని మనకు అందిస్తాయి.

ప్రతి మంచి గ్రంథం కొత్త దారిని చూపిస్తుంది.చదివే అలవాటు ఆలోచనను విశాలం చేస్తుంది.

జ్ఞానం వినయాన్ని పెంచుతుంది.

పఠనం వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుంది.గ్రంథపఠనం జీవనాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

పుస్తకపఠనమే నిరంతర అభివృద్ధికి మూలం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# కమల్ అమృత్ వాణి-216



యత్ర నార్యః సమాదృత్యాః పూజ్యంతే గౌరవాన్వితాః।
తత్ర శ్రీర్వర్ధతే నిత్యం శాంతిః సౌఖ్యం చ శాశ్వతమ్॥

తాత్పర్యం.

స్త్రీని గౌరవించే కుటుంబమే నిజమైన సంస్కారానికి నిలయం.తల్లి, సోదరి, భార్య, కుమార్తె ప్రతి రూపంలో ఆమె జీవన స్ఫూర్తి.స్త్రీ గౌరవం సమాజ గౌరవం.గౌరవం ఉన్న చోట ప్రేమ పెరుగుతుంది.సమానత్వం కుటుంబ సౌఖ్యాన్ని బలపరుస్తుంది.

మహిళల ప్రతిభను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి అవసరం.స్త్రీని ఆదరించే ఇల్లు ఆనందానికి ఆలవాలం అవుతుంది.స్త్రీ గౌరవమే సుసంస్కృత సమాజానికి చిహ్నం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ప్రభుత్వ ఆస్తులు, ఆదాయ వనరులను కాపాడాలి

### -మున్సిపల్ కమిషనర్‌కు కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్ వినతి



కడప, ఆగస్టు 3: కదిలించే వార్త

కడప నగరంలోని ప్రభుత్వ ఆస్తులను, వాటి ద్వారా వచ్చే ఆదాయ వనరులను పరిరక్షించాలని కోరుతూ కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. గోకుల్ లాడ్జ్ సమీపంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ అనుమతి పొందిన లీజుదారులు కాకుండా ఇతరులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రూములను నిబంధనలకు విరుద్ధంగా అధిక అద్దెకు ఇతరులకు ఇచ్చే వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా నిర్వహిస్తున్న దుకాణాలను సీజ్ చేసి లైసెన్సులు రద్దు చేయాలని కోరారు. అవసరమైతే కొత్త టెండర్లు నిర్వహించి స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషనర్ విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పుల్లయ్య, కోశాధికారి వాహబ్, భాష, తాహిర్ హుస్సేన్, షేక్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 7వ వార్డు,లో తల్లిపాల వారోత్సవాలు

### ...అమృతం లాంటివి తల్లిపాలు..

### ...ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 03

అమృతం లాంటివి తల్లిపాలు అని ఆపాలు బిడ్డకు నిరోధక టీకా అని ఐసిడిఎస్ సి టి పి ఓ శ్రీలత తెలిపారు.సోమవారం కమలాపురం నగర పంచాయతీలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 7వ వార్డు, కొలిమా వీధి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలులలో ఆమె మాట్లాడారు.తల్లిపాల పై గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు మొదటి సహజసిద్ధమైన టీకా అన్నారు. బిడ్డ పుట్టిన అర గంటలోపే పసుపురంగులో ఉండే ముర్రుపాలు తాపించాలన్నారు. వాటిలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, ఈ పాలు తాగడం వలన శిశువు ఆరోగ్యంగా ఉంటాడని, ఇవి బిడ్డకు అమృతం లాంటివి అన్నారు. అలాగే ఇలా పాలు తాపించడం వలన తల్లికి రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, మధు మేహం రాకుండా ఉంటుందన్నారు. బిడ్డకు ఆరు మాసాలు' వచ్చే వరకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లిపాల పట్ల ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లులు తమ బిడ్డకు విధిగా పాలు ఇవ్వాలన్నారు. అలాగే పడుకొని కాకుండా కూర్చునే బిడ్డకు పాలు తాపించాలన్నారు. ఒక రొమ్ముకు పూర్తిగా పాలిచ్చిన తర్వాతే మరొక రొమ్ము ద్వారా ఇవ్వాలన్నారు. అలా చేస్తే తల్లికి బిడ్డకు ఇద్దరికి మంచిదన్నారు. కాన్పుకు ముందు తీసుకునే ఆహారమే కాన్పు తర్వాత కూడా తీసుకోవచ్చని, పండ్లు అధికంగా తీసుకుంటే ఆరోగ్యంగా కాన్పు తర్వాత కూడా తీసుకోవచ్చని, పండ్లు అధికంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అలాగే తల్లి-బిడ్డ బంధాన్ని పెంచుతుందన్నారు. శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ఐక్యూ స్థాయిని పెంచుతుందన్నారు. అలాగే ఇన్ఫెక్షన్ల నుండి నిరోధిస్తుందన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ వెంకట సుబ్బమ్మ. అంగన్వాడీ వర్కర్లు ఆశా. ఏఎన్ఎం, తల్లులు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

### -అమీషా దిష్టిబొమ్మ దహనానికి యత్నం

### - పోలీసులతో తోపులాట



కడప, ఆగస్టు 3: కదిలించే వార్త

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా కడపలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తంగా మారింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనానికి కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.అంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులపై దాడికి బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని, దాడికి పాల్పడిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నంది మండలం వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సయ్యద్ ఖాజా మైనుద్దీన్, పాలగిరి శివ, అబ్బాస్ తదితర కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వందల కోట్లు ఖర్చు చేస్తున్నా పట్టణ అభివృద్ధి శూన్యం

### - పేదల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సీపీఐ(ఎంఎల్) లిబరేషన్




కడప ఆగస్టు 3 కదిలించే వార్త

మున్సిపాలిటీకి మూడు పాలకవర్గాలు మారినా పేదల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్. చంద్రశేఖర్ విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బద్వేల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మున్సిపల్ మేనేజర్ హరినాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. పేదల కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని, వర్షపు నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని, వీధి కుక్కల బెడదను నివారించాలని కోరారు. అలాగే వాకింగ్ ట్రాక్, మినీ స్టేడియం, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయాలని, అనుమతి లేని వెంచర్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కె జకరయ్య, నియోజకవర్గ కే. బాబు రామరాజు, సంజీవ రాయుడు, మహబూబ్ బాషా, నారాయణ, సుబ్రహ్మణ్యం, చంద్రపాల్, అల్లిబిల్లి, రాము, చెన్నయ్య, రమణ, అబ్రహం, ఈశ్వర్, దైవదినం, లచ్చమ్మ, చిట్టిబాబు, చౌరమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### -అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,3: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 317 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



650 మంది పిచ్చుకుంటల కుటుంబాలకు అండగా జేసీ ఉమా అమ్మ

reporter3 2 minutes ago

అనంతపురము, ఆంధ్ర ప్రదేశ్, తాజా వార్తలు

Leave a comment 4 Views

తాడిపత్రిలో రేపు ప్రత్యేక సేవా కార్యక్రమం – చిన్నప్లిల విద్యకు భరోసా

తాడిపత్రి: మాజీ ఎమ్మెల్యేర్థ జేసీ ప్రభాకర్ రెడ్డి సతీమణి జేసీ ఉమా అమ్మ అధ్వర్యంలో తాడిపత్రిలో రేపు ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు జేసీ నివాసంలో సమారు 650 మంది పిచ్చికుంటల కుటుంబాలకు చెందిన చిన్నారులు, పెద్దల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా పారశాలలకు అందించడునాబడందిడి. అనంతరం నాయి బ్రాహ్మణుల సహకారంతో ఉచిత హెబుర్ కటింగ్ నిర్వహించరు. అలాగే ప్రత్యేక వైద్యుల బృందం ద్వారా ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సహకాలు అందించారు.

యాచకత్వంలో ఉన్న చిన్నాద్లులను విద్యా మార్గంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో వారి చదువు భాధ్యతను జేసీ ఉమా అమ్మ స్వీకరించారు. నిర్వాహకులు తెతిపారు. పిల్లలకు విద్య, అరోగ్యం, పరిచబ్రతతో కూడిన మెరుగైన భవిష్యత్ అందించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని

## పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం షాకింగ్ డెసిషన్.. మరోసారి పెంపు.. నేటి నుంచే అమల్లోకి..

పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఎగుమతి సుంకాన్ని మరోసారి పెంచింది. ప్రతీ 15 రోజులకు ఒకసారి కేంద్రం మార్పులు చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా మరోసారి సవరించింది. డీజిల్, పెట్రోల్, ఏటీఎఫ్‌పై విండ్ ఫాల్ ట్యాక్స్ పెంచుతున్నట్లు ప్రకటించింది. పెట్రోల్, డీజిల్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విండ్ ఫాల్ ట్యాక్స్ మరోసారి పెంచింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏటీఎఫ్ ఎగుమతులపై విండ్ ఫాల్ ట్యాక్స్ పెంచింది.






## మా భూమిని ఆక్రమించుకున్న వారికి అండగా నిలుస్తూ మా భూమిని కాజేయాలని చూస్తున్న కేకే అగ్రహారం విఆర్ఓ? పై చర్యలు తీసుకోండి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డి ఆర్ ఓ కి ఫిర్యాదు చేసిన బాధితురాలు అంకమ్మ



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

బుక్కరాయసముద్రం మండలం కేకే అగ్రహారం గ్రామనికి చెందిన అంకమ్మ,/శీ చిన్న నాగన్న తమ భూమిని ఆక్రమించుకున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ కి ఫిర్యాదు చేశారు వారు మాట్లాడుతూ తమ గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 397/1 లో గల 2.42 ఏకరముల గల భూమిని అప్పటి ప్రభుత్వం వారు డిపట్టా , పాస్ బుక్కులు మంజూరు చేశారని అప్పటినుంచి భూమి సాగు చేసుకుంటూ జీవన సాగిస్తున్నామని, వర్షాలు లేక మా భూమిని బీడు పెట్టగా , సంజప్ప అనే వ్యక్తి ఆక్రమించుకొని ఒకటిన్నర సంవత్సరం క్రితం దౌర్జన్యంగా మామిడి చెట్లు నాటాడని అప్పట్నుంచి మేము జిల్లా కలెక్టర్ కి స్థానిక ఎమ్మార్వో కి పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని మరలా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా స్థానిక ఎమ్మార్వో నోటీసులు పంపారని నోటీసులు పంపిన తర్వాత మేము ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి మా దగ్గర ఉన్న రికార్డులన్నీ చూపించామని మా భూమిని ఆక్రమించుకున్న వారు హాజరు కాలేదని అదేవిధంగా రెండో నోటీసు పంపమని స్థానిక విఆర్ఓ కి పలుమార్లు అడిగిన భూమి మీది కాదని సంజప్ప దే భూమి అని నన్ను బెదిరింపులు గురి చేయడం జరిగింది. అదేవిధంగా మేము సమాచార హక్కు చట్ట ప్రకారం డి పట్టా సంబంధించిన రెవెన్యూ రికార్డులు అడుగగా మాకు సంబంధించిన రికార్డులు కూడా కనబడకుండా చేయడం జరిగిందని అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో కి తప్పుడు నివేదికల ఇస్తూ మా భూమిని ఆన్లైన్లో నుంచి తొలగించి వారి పేర్లు ఎక్కించుకోవాలని చూస్తున్నారని డిఆర్ఓ స్పందించి మా భూమిని ఆక్రమించుకున్న వారి పైన చర్యలు తీసుకొని వారికి సహకరిస్తూ మా భూమిని కాజేయాలని చూస్తున్న విఆర్ఓ శంకరయ్య పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణపై దృష్టి పెట్టండి ........ఇన్చార్జ్ మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

మలేరియా డెంగ్యూ, మెదడు వాపు వ్యాధి , చికెన్ గునియా లాంటి కీటక జనీత వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ మలేరియా అధికారి డాక్టర్ సి. శ్రీనివాస్ రెడ్డి కోరారు.సోమవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్జ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా దోమలు, లార్వా నివారణ చర్యలు కఠినం చేయాలని చెప్పారు. అనంతపురం మరియు సత్యసాయి జిల్లాలలో సీజనల్ వ్యాధులు ప్ర బల కుండా గ్రామాలలో వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగిఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాలలోని వర్షపు నీరు నిల్వ ఉన్న లో లైనింగ్ ప్రాంతాలలో గంబుషియా చేపలను వదలాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మలేరియా వెంకటేశులు సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య ,గిరిధర్ రెడ్డి, చిగురుపాటి శ్రీనివాస్, బత్తుల కోదండరామిరెడ్డి శివయ్య, రామాంజనేయులు, నాగేంద్ర ప్రసాద్ ,తిరుపాల్ ఎస్ ప్రభాకర్, మునాఫ్ శ్రీనివాసులు రామకృష్ణ సెమీ ఉల్లా జయరాం నాయక్ దేవుల నాయక్ గోపి నాయక్ హెల్త్ సూపర్వైజర్లు పి రాఘవేంద్ర రెడ్డి లోకేశ్వర్ రెడ్డి నూర్ భాష రమేష్ శ్రీధర్ మూర్తి హెల్త్ అసిస్టెంట్ మధు జిల్లా మలేరియా ఆఫీసు సూపర్డెంట్ సుందరరాజు పాల్గొన్నారు.

## బీసీలను వంచించి నేడు వైసిపి డ్రామా-

### -పోతుల లక్ష్మీనరసింహులు, ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్




అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

అధికారంలో ఉన్నప్పుడు బీసీలను వంచించి అధికారం దూరం కాగానే బీసీలను వాడుకోవాలని వైసిపి నాయకుల డ్రామా ఉరవకొండలో జరిగిందని ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. సోమవారం సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ వైసీపీ నాయకులు తమ పదవులు దూరం కాగానే డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. అభివృద్ధికి కూటమి ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషి చేస్తున్నారని తెలిపారు. హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని వాడకంపై ప్రత్యేక చొరవ అభినందనీయం అన్నారు. రాయలసీమ ప్రాంతంలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రణాళికతో ముందుకు వెళ్తుంటే, వైసీపీ నేతలు అడుగడుగునా అడ్డుకోవడం, అసత్యాలను ప్రచారం చేస్తూ ఆందోళనలు చేయడం చూస్తూ ప్రజలు అసహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. బీసీలను రాజకీయంగా వాడుకొని, వదిలేయడం వైసీపీ పార్టీకే చెల్లిందన్నారు. పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు కలిసి విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కలిసి అనంతపురం జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉంటే వైసీపీ పార్టీ నేతలు ఓర్వలేక ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కానీ ఆ డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ నాయకులకు తెలియడం లేదన్నారు. హింసకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చోటు లేదని, గొడ్డలి పార్టీ గుర్తించాలని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, టిడిపి బీసీ నాయకులు నాగ సురేష్ పాల్గొన్నారు.

### పర్యాటక మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్ మెంట్ కోర్సులు

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 03 :

భారత పర్యాటక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించబడుతున్న తిరుపతి లోని "స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజి మరియు అప్లైడ్ న్యూట్రిషన్ నందు 2026-27 సంవత్సరమునకు ఈ క్రింద తెలిపిన హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

1.బి.యస్.సి (హెచ్ ఒ హెచ్.ఎ) 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్-40% మీుతీఎం ూఎశీజవ వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. ఈ కోర్సులో ఖీ ఒ దీ ూతీశీఉబఖఱశీఅ, ఖీ ఒ దీ ూవతీజఱఎవ, ఖీతీశీఐ ూటటఱఎవ ఒ ఎశీబంవనివవజూఱఅస్త్ర నేర్పించి 4నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.

2. క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ ఒ పెటిసరి (జజఖీూ)కోర్సుకు యస్.యస్.సి. పాసైన వారి నుండి దరఖాస్తులు కోరుచున్నాము. ఈ కోర్సులో ఒక సంవత్సరము పాటు దేశ విదేశాల వంటకములు నేర్పించి 6నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.

3. సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఫుడ్ ఒ బేవరేజ్ సర్వీస్ కోర్సుకు యస్.యస్.సి పాసైన వారి నుండి దరఖాస్తులు కోరుచున్నాము. ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్ మరియు బార్ సర్వీస్ నేర్పించి 1 నెల ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.

పై కోర్సులకు వయో పరిమితి లేదు

ఈ కోర్సులు పూర్తి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ హోటల్లు, మరియు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్ల లలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును.

బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.

బాల బాలికలకు వేరు వేరుగా హాస్టల్ సదుపాయం కూడా కలదు.

ఈ సంస్థ యొక్క దరఖాస్తులు మరియు ఇతర ఏదైనా సమాచారం కొరకు సెల్ నెం. 9701343846, 9100558006, 9700440604. అనే నెంబర్లను సంప్రదించవలెను. web-site: www.sihmtpt.org.పూరించిన దరఖాస్తులను 10.08.2026 లోపు కాలేజికి పంపించవలెనని ఒక ప్రకటన లో పేర్కొన్నారు

## ముస్లిం మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం: ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు చైర్మన్ శ్రీ ముస్తక్ మౌలానా సాబ్ హామీ







అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

అనంతపురం నియోజకవర్గంలోని =ఒదీ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గౌరవనీయులు శ్రీ ముస్తక్ మౌలానా సాబ్ గారిని ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ప్రాంతంలో ముస్లిం మైనార్టీ జనాభా అత్యధికంగా ఉందని, ముఖ్యంగా మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చైర్మన్ గారిని కోరారు. విజ్ఞప్తిని స్వీకరించిన చైర్మన్ గారు సానుకూలంగా స్పందిస్తూ, అర్బన్ ప్రాంతంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు సాలార్ భాష,జూచీ నియాజ్, అంగిడి ఇషాక్, హాజీవ్ అలీ, కో-క్లస్టర్ రజాక్, ఇస్మాయిల్ ఆజాద్ మాజీ ఎంపీపీ, ఎల్లనూరు రియాజుద్దీన్, అల్తాఫ్, అఫ్జల్, కరీముల్లా, ఇనయత్తుల్లా, పాన్ రఫీ, ఎస్.ఎం. భాషా, ఖలందర్ తదితర ప్రముఖ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం

-- ఈనెల 6 నుంచి 9 వరకు రిలేదీక్షలు

-- 10వ తేదీన నియోజకవర్గాల్లో ర్యాలీలు

-- డీఎస్సీ అక్రమాలకు బాధ్యతవహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలి

-- టీచర్ పోస్టుల భర్తీపై తక్షణం సీబీఐ విచారణ చేయించాలి

-- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్






అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యతవహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వైసీపీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంఓ తెలుగుదేశం, జనసేన, బీజేపీ లు జతకట్టి ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ తో పాటు అనేక హామీలను గుప్పించారని గుర్తు చేశారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. లేనిపక్షంలో ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సి పేరుతో పరీక్షలు నిర్వహించి, ఉద్యోగ నియామకాల్లో అవకతవకలకు పాల్పడి అనర్హులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని విమర్శించారు. తమకు కావాల్సి వారి కోసమే జీవోలను సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. తక్షణం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేయని పక్షంలో మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డీఎస్సి అవకతవకలపై సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో యువతకు చెప్పిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతకు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8,9 వ తేదీల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిలే నిరాహారదీక్షలతో పాటు ఈ నెల 10వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు మద్దతుగా వైయస్సార్ సీపీ చేపట్టబోతున్న రిలే నిరాహారదీక్షలు, నిరసన ర్యాలీకి పార్టీ శ్రేణులతో పాటు మేధావులు, విద్యావంతులతో పాటు పెద్ద ఎత్తున యువతీయువకులు, విద్యార్థులు, రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.




## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణ

- సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొనిసరస్వతి విద్యా మందిరంలో చదువు చున్న సుమారు 40 మంది అనాథ చిన్నారులకు విద్యార్థులకు పుస్తకాలను ఈ రోజు అందజేశారు








అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 03 :

ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో దాత ఆకులేటి మల్లికార్జున్ రెడ్డి ఆర్థిక సహకారంతోవిద్యార్థులకు పుస్తకాలను, జామెంటరీ బాక్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు, అనాథ విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో సాయి ట్రస్ట్ ద్వారా విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ కేంద్ర సుధాకర్ మూర్తి సరస్వతీ విద్యా మందిర్ కార్యదర్శి రమణ మూర్తి ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నరేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంట వేసిన ప్రతి ఎకరా ఈ- పంట నమోదు కావాలి

**- పంట నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 03 :

జిల్లాలో పంట వేసిన ప్రతి రైతు ఈ- పంట నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మండల వ్యవసాయ అధికారులు, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు,ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో పంట వేసిన ప్రతి రైతు ఈ- పంట నమోదు చేయించుకునేటట్లు మండల వ్యవసాయ అధికారులు రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ-పంట నమోదు చేసుకోకపోతే రైతుల పంటకు నష్టపరిహారం అందదన్నారు. జిల్లాలో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి. ఎన్ని మరమ్మతులకు గురయ్యాయి. మరమ్మతులకు గురైన బోర్లను రిపేరు చేయించాలని రిపేర్ చేయించలేని ఎడల అందుకు సంబంధించిన రిపోర్టు తమకు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ లకు సూచించారు. జిల్లాలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అన్ని బోర్లు వర్కింగ్ లో ఉండేటట్లు చూడాలన్నారు. వి బి జి రామ్ జి కార్యక్రమం ద్వారా అన్ని గ్రామ పంచాయతీలలో పనులు జరగాలన్నారు. పనులకు తగ్గట్టుగా కూలీలను మొబిలైజ్ చేసి ప్రతి ఒక్కరూ పనులకు వచ్చేటట్టు చూడాలన్నారు. ఏపీవోలు, ఈసీలు, టి ఏ లు ఉదయం 6:00 నుంచి 8:00 గంటల లోపల క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఫోటోలు షేర్ చేయాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లని విబిజి రాంజీ సిబ్బందిపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డ్వామా పీడీకి సూచించారు. జిల్లాలో ఉద్యానవన పంటలకు సంబంధించి వి బి జి రాంజీ ద్వారా లక్ష్యానికి తగ్గట్టు సాంక్షన్ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ శ్రీనివాసులు, డ్వామా పిడి సలీం భాష, ఉద్యానవన శాఖ అధికారి, డిపిఓ, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్స్ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,3:

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 'మోడల్ ప్రైమరీ స్కూల్స్' (ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు) పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేసి, త్వరలోనే పనులను ప్రారంభించాలని (+తీశీబఅఎఅఅస్త్ర) జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లాలో 'మోడల్ ప్రైమరీ స్కూల్స్' కింద మొత్తం 344 పాఠశాలలు ఎంపికయ్యాయి.వీటిలో 179 పాఠశాలల్లో వివిధ రకాల అభివృద్ధి, మౌలిక వసతుల పనులు చేపట్టాల్సి ఉండగా, వాటికి సంబంధించిన సాంకేతిక, నిధుల అంచనాలు ఇప్పటికే పూర్తయ్యాయి.అంచనాలు పూర్తయిన పాఠశాలల్లో తదుపరి ప్రక్రియలన్నింటినీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

**కలెక్టర్ గారు మాట్లాడుతూ...**

"విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపకల్పన చేసింది. అంచనాలు పూర్తయిన 179 పాఠశాలల్లో టెండరింగ్ మరియు పరిపాలనా అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, పనులను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో ప్రారంభించాలి."ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి క్రిస్టప్ప , వివిధ ఇంజనీరింగ్ విభాగాధికారులు, పంచాయతీ రాజ్ తదితర, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

**-ఆకట్టుకునే అభివృద్ధి శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**-ముందస్తు ఏర్పాట్లలో కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 03 :

ఈ నెల 15న నిర్వహించనున్న 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పరేడ్ మైదానంలో చేపట్టాల్సిన సన్నాహకాలపై సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, వేదిక ఏర్పాట్లు, అలంకరణ పనులను సుందరంగా చేపట్టాలని సూచించారు. పరేడ్ మైదానంలో బారికేడింగ్, వైట్వాష్ తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్ & బి అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రత్యేక అతిథులను గౌరవప్రదంగా ఆహ్వానించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని పుట్టపర్తి మునిసిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిఆర్ఓ కు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేశభక్తిని చాటే విధంగా ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వేడుకల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు.ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదిత జాబితాను నిర్దిష్ట గడువు లోపు సమర్పించాలని తెలిపారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీసుల మార్చ్ఫాస్ట్లో ఎన్సీసీ కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన అన్ని భద్రతా, పరేడ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, ఎఎస్పి అంకిత సురన, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయి**

**-రీఓపెన్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 03 :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పి జి ఆర్ ఎస్ అర్జీలపై ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 80% భూ సమస్యలు వస్తున్నాయని తాసిల్దారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. సర్వేకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ఏడి సర్వేయర్ వెంటనే స్పందించి మండల సర్వేయర్ల ద్వారా సర్వే సమస్యలను పరిష్కరించాలన్నారు. ఒక అర్జీదారుడు తన భూమి సర్వే చేయించాలని 20-6-2026 వ తేదీ ఆన్లైన్లో చలానా కట్టి అర్జీ సమర్పించినప్పటికీ ఆ సర్వేయర్ ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా సర్వేర్లు సర్వే సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్ కార్యాలయాలలో ఫీల్డ్ విజిట్ చేసి పిజిఆర్ఎస్ అర్జీలు ఎంతవరకు పరిష్కారమయ్యాయి. ఇంకా పరిష్కారం కానీ అర్జీలపై సంబంధిత తహసీల్దారులతో మాట్లాడి అర్జీలు క్లియర్ చేయించాలన్నారు.లాంగ్ పెండింగ్ కేసులపై ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. రీఓపెన్ దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు రీఓపెన్ చేశారు. ఎన్ని పరిష్కరించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ఒక వ్యక్తి అర్జీ సమర్పించినప్పుడు ఆ సమస్య పరిష్కారం అవుతుందా లేదా క్లియర్ గా చదివి పరిష్కారం అయ్యేటట్లు అయితే సమస్య పరిష్కరించి పరిష్కరించలేని ఎడల ఎందుకు పరిష్కరించలేమో అర్జీదారునికి అర్థం అయ్యేవిధంగా ఎండార్స్మెంట్ క్లియర్ గా ఇవ్వాలన్నారు. ఇలా చేయడం వల్ల చాలా వరకు బాధితుల సమస్యలు పరిష్కరించవచ్చునన్నారు.'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా తాసిల్దారులు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలు రకాల సమస్యలతో ప్రజలు వస్తుంటారని ప్రజల అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత వరకు బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమస్య పరిష్కరించ లేనట్లయితే వెంటనే అతనికి అర్థమయ్యే విధంగా చెప్పి ఎన్సెర్స్మెంట్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం... ధర్మవరంలో మెగా జాబ్ మేళా

**-ధర్మవరం యువతకు ఉద్యోగాల పండుగ... ఈనెల 28న మెగా జాబ్ మేళా**

**-ఈనెల 28న ధర్మవరంలో నిర్వహించబోయే మెగా జాబ్ మేళా పోస్టర్ని ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**

**- విజయవాడలోని, సచివాలయంలో పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-ఉద్యోగాల కోసం తిరగాల్సిన అవసరం లేదు... కంపెనీలనే ధర్మవరానికి తీసుకొస్తున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**






రాష్ట్ర సచివాలయం, కదిలించే వార్త, ఆగస్టు 03:--

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే యోజనతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో ఈనెల 28 వ తేదీన ధర్మవరంలోని జచీదీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను సోమవారం, విజయవాడలోని సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి పరిస్థితుల్లో అనేక మంది యువతీ, యువకులు తమ చదువులు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల కోసం నగరాలు తిరుగుతూ, అనేక కంపెనీలను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి ఇబ్బందులు లేకుండా దేశంలోని ప్రముఖ సంస్థలను, బహుళజాతి కంపెనీలను నేరుగా ధర్మవరానికి తీసుకువచ్చి ఒకే వేదికపై ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ మెగా జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ధర్మవరం నియోజకవర్గ యువతకు ఇదొక అరుదైన అవకాశమని, ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి యువకుడు, యువతి ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 90కు పైగా బహుళజాతి, ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, అభ్యర్థులకు అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారి అర్హతలను బట్టి నెలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభించే అవకాశముందని వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, నర్సింగ్, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాకు అర్హులని మంత్రి వివరించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8688466361, 9390176421, 9966682246 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన https://naipunyam.ap.gov.in/dashboard/module-drill-down?cardTypeRresume&fromPageRhome-page&keyRresume రిజిస్ట్రేషన్ లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ముందుగానే నమోదు చేసుకుని ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్, దినకర్ రెడ్డి, ఇమ్రాన్ సమాన కాలేజ్ డిజైన్ స్టడీస్ డైరెక్టర్, సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## విద్యారంగంలో గుణాత్మక మార్పు రావాలి ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంలకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం

**-విద్యార్థుల నమోదు, హాజరు శాతాన్ని పెంచాలి**

**- పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (FLN) లక్ష్యాలను సాధించాలి**

**- పాఠశాలల విద్యా ప్రగతి సూచీల (KPIs) పై ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంల అవగాహన సదస్సు**

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



పుట్టపర్తి(జగరాజుపల్లి), కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు,3 :

పాఠశాల విద్యలో నిర్దేశించుకున్న ప్రగతి సూచీలను సమర్థవంతంగా అమలు చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని మంగళకర జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో మండల విద్యాశాఖాధికారులు (MEOs), క్లస్టర్ ప్రధానోపాధ్యాయులకు (జశ్రీబర్వతీ ఎవీం) పాఠశాల విద్యాశాఖ డాష్బోర్డ్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై (KPIs) నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల విద్యే పునాది అని, ప్రగతి సూచీల అమలు కేవలం గణాంకాల కోసం కాకుండా విద్యార్థుల నాణ్యమైన విద్యార్జనకు తోడ్పడాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో 10% అదనపు నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలి. బడి బయట పిల్లలు ఎవరూ లేకుండా 'జీరో డ్రాపౌట్' సాధించాలి. "బడిలో చేరే ప్రతి బిడ్డ జీవితంలో ఒక కొత్త వెలుగు నింపడమే మన ప్రధాన లక్ష్యం" అని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు 95% కంటే ఎక్కువ హాజరు శాతాన్ని నమోదు చేయాలి. క్రమశిక్షణతో కూడిన నిరంతర హాజరే నాణ్యమైన విద్యకు పునాది.ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణిత భావనలపై పూర్తి పట్టు సాధించేలా బోధన ఉండాలి.9వ తరగతి విద్యార్థుల్లో 'సి', 'డి' గ్రేడ్లు సాధించే వారి సంఖ్యను 25% లోపుకి తగ్గించాలి. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 90% పైగా ఉత్తీర్ణత సాధించడంతో పాటు సగటు మార్కుల మెరుగుదలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి.స్టార్ రేటింగ్ తక్కువ ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు, అకాడమిక్ ప్రమాణాలు పెంచాలి. ఆటస్థలాలు, మోడల్ ప్రైమరీ స్కూల్స్, అంగన్వాడీల సహ-స్థాపన అంశాలపై దృష్టి సారించాలి.ూ=ఖవీ కిట్ల పంపిణీ 100% పూర్తి చేయాలి. మధ్యాహ్న భోజన నాణ్యతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఫీడ్బ్యాక్ మెరుగ్గా ఉండేలా చూడాలి. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాలకు అనుసంధానించాలి."కేపీఐలు అనేవి కేవలం డాష్బోర్డ్ సంఖ్యలు కావు, అవి మన జిల్లా విద్యార్థుల భవిష్యత్తుకు సూచికలు. ఎంఈఓలు, హెచ్ఎంలు సమర్థవంతమైన నాయకత్వంతో, అంకితభావంతో పనిచేసి శ్రీ సత్యసాయి జిల్లాను విద్యా రంగంలో అగ్రగామిగా నిలబెట్టాలి."ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి క్రిస్టప్ప , సమగ్ర శిక్ష అధికారులు, మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710